ప్రజలకు ఇబ్బందులు లేకుండా వ్యాపారం చేసుకోవాలి

వీధి వ్యాపారులు ప్రజలకు ఇబ్బందులు కల్గించకుండా వ్యాపారాలు చేసుకోవాలని జీహెచ్‌ఎంసీ సర్కిల్-13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ అన్నారు. సోమవారం వీధి వ్యాపారులకు సంబంధించిన కమిటీ, యూసీడీ అధికారులతో తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. లంగర్‌హౌస్ బాపూఘాట్ సమీపంలో ఉన్న తపోవనం వద్ద తోపుడు బండ్ల వ్యాపారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు.

-మెహిదీపట్నం, అక్టోబర్ 28

అన్నదానం

అన్నదానంలో చేస్తున్న ఓబీసీ మోర్చా కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు

కాచిగూడ,అక్టోబర్ 28: అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని హైదరాబాద్ సెంట్రల్ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ అన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని సోమవారం నారాయణగూడ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు

రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం 25వ వార్షికోత్సవానికి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ఉమ హాజరై, అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ,అక్టోబర్ 28

పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు

- 100-200 చదరపు గజాల లోపు స్థలంలో బహుళ అంతస్తుల భవనాలు
- చూసీచూడనట్లు వదిలేస్తున్న అధికారులు

ఆజాం కాంప్లెక్స్ పక్కన రోడ్డుపై అక్రమంగా నిర్మిస్తున్న భవనం

సీజన్స్ హాస్పిటల్ ఎదురుగా అక్రమ నిర్మాణం

అంబర్‌పేట, అక్టోబర్ 28 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ వైభవ్‌నగర్ కాలనీలో జీహెచ్‌ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. కొంతమంది భవన యజమానులు 100-200 చదరపు గజాల లోపు స్థలంలో ఏకంగా బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారు. జీహెచ్‌ఎంసీ నుంచి జీ ప్లస్ రెండో అంతస్తు అనుమతి తీసుకొని ఐదారు అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారు. అదేవిధంగా ఏమాత్రం సెట్‌బ్యాక్ లేకుండా తక్కువ స్థలంలో కమర్షియల్ భవనాల నిర్మాణాలు చేపడుతూ పార్కింగ్ స్థలాల్లో సైతం నిబంధనలకు విరుద్ధంగా గదులను, పై భాగంలో పెంట్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ అధికారుకు కాలనీవాసుల నుంచి ఫిర్యాదులు అందుతున్న వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. ముందస్తుగానే భవన యజమానులు టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బందికి అదనపు అంతస్తులకు, పెంట్ హౌస్‌కు రూ.లక్ష చొప్పున డబ్బులు సమర్పిస్తుండడంతో ప్రజల నుంచి ఫిర్యాదులు అందినా వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల్లో టౌన్‌ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు కనీసం నోటీసులు కూడా ఇవ్వడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో అక్రమ నిర్మాణాలపై భారీగా ఫిర్యాదులు అందితే అక్కడకి వచ్చి సదరు యజమానులకు నోటీసు ఇచ్చి వెళ్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ తర్వాత అటువైపు కన్నెత్తి చూడడం లేదని పేర్కొంటున్నారు. ప్రస్తుతం వైభవ్‌నగర్ కాలనీలోని అహ్మదీబేగం పార్కు పక్కన, సీజన్స్ హాస్పిటల్ ఎదురుగా, మూలమలుపులో జీ ప్లస్ టూ, జీ ప్లస్ ఫోర్ పర్మిషన్ తీసుకొని బిల్డర్లు అదనంగా ఐదారు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. అలాగే ఆజాం కాంప్లెక్స్ పక్కన మరో భవనాన్ని జీహెచ్‌ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారు. డివిజన్‌లోని నందనవనం కాలనీ, డీడీ కాలనీల్లో కూడా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ కమిషనర్, ఉన్నతాధికారులు స్పందించి వైభవ్‌నగర్ కాలనీలో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వైభవ్‌నగర్ కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్న భవనం

పార్కుకు ఎదురుగా నిర్మిస్తున్న అక్రమ భవనాలు

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, అక్టోబర్ 28 : ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 11 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ నుంచి మంజూరైన రూ.3లక్షల 25వేల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అనారోగ్యానికి గురై దవాఖానల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'జేబు చెప్పిన ఊసులు' నాటకం

జేబు చెప్పిన ఊసులు నాటకంలో కళాకారులు

రవీంద్రభారతి,అక్టోబర్ 28 : రసరంజని హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సిరిమువ్వ కల్చరల్స్ హైదరాబాద్ వారు సమర్పించు, నాటక రచన స్నిగ్ధ, దర్శకత్వం మంజునాథ రూపొందించిన 'జేబు చెప్పిన ఊసులు' నాటక ప్రదర్శన సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ నాటక సారాంశం మన దగ్గర మనసు, మమకారం ఉంది. కానీ డబ్బుకో విలువుంది. దాన్ని కూడా మనం కాపాడుకోవాలి. మనవాళ్లే కదా? అని పంచుకుంటూపోతే .. మనకు లేనప్పుడు మనవాళ్లు అనేవాళ్లు ఎవ్వరూ కనిపించారు. ముందాలోచన లేకుండా బ్రతికేది జీవితం అనుకుంటే పొరపాటు. జీవితం అనేది ఎప్పటివరకో నడవాల్సిన ప్రయాణం.. మనిషినేవాడు ఎప్పుడు జాగ్రత్త పడుతుండాలి. తన గురించి ఆలోచించుకోవాలి. తన కోసం కూడా దాచుకోవాలి. జాగ్రత్త! లేకపోతే కాలం మనల్ని అజాగ్రత్తలోకి నెట్టి వేస్తుందని నాటక సారాంశం. ఈ కార్యక్రమానికి రసరంజని సెక్రటరి ప్రముఖ రంగస్థల నటుడు నటరాజ్, ట్రెజరర్ సేనాపతి, రామకోటేశ్వరరావు, అరుణ్ కుమ్స శర్మ తదితరులు పాల్గొన్నారు.

జనగణనలో కుల గణన రాష్ట్ర సదస్సు

అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎన్. బాలమల్లేశ్

రవీంద్రభారతి,అక్టోబర్ 28 : సమాజంలో అన్ని వర్గాల కోసం ఉద్యమిస్తున్నది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షతన సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జనగణలో కుల జన్‌యాదవ్, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.అంజయ్యానాయక్ హాజరయ్యారు. నిజాం కాలంలో సైతం కులగణన జరిగిందని, కాని స్వాతంత్ర్యం వచ్చి 78 ఏండ్లు గడుస్తున్నా ప్రభుత్వాలు నేటికి కులగణన చేపట్టలేదన్నారు. 1951లో కులగణను చేపట్టాల్సి ఉండగా అప్పటి ప్రధాన మంత్రి జవర్‌లాల్ గణన పేరుతో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సుకు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేశ్, వక్తలుగా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి.చిరంజీవులు, ప్రొఫెసర్ ప్రభం నెహ్రూ తిరస్కరించగా, చివరికి జనతదళ్ ప్రభుత్వం అప్పటి ప్రధాన మంత్రి వీపీ సింగ్ 1991లో బీసీలకు విద్యా, ఉద్యోగల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించారని చెప్పారు. ఈడబ్ల్యూఎస్ పేరుతో రాజ్యాంగాన్ని సవరించి మరీ 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత బీజేపీదే అన్నారు. 61 శాతం బీసీలు వారి హక్కులు సాధించే వరకు ఏకతాటిగా నడువాలని ఆయన పిలుపునిచ్చారు. బాలమల్లేశ్ మాట్లాడుతూ.. బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ హక్కుల సాధన సమితి విశ్రమించబోదని చెప్పారు. అవసరమైతే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

కూరగాయల సంతకు అనుమతి ఇవ్వాలని వినతి

కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మంగళవారం సంత నిర్వాహకులు

అంబర్‌పేట, అక్టోబర్ 28 : రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉందని ప్రతి మంగళవారం జరిగే కూరగాయల సంతకు ట్రాఫిక్ పోలీసులు అనుమతి నిరాకరించడంతో సంత నిర్వాహకులంతా సోమవారం డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. తాము ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకుంటామని చెప్పారు. దీంతో కార్పొరేటర్ ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి కూరగాయల సంత నిర్వాహకులు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకుంటారని తెలిపారు. దానికి అధికారులు మంగళవారం మార్కెట్‌కు అనుమతి ఇచ్చారు. ఈ సందర్భంగా వారంతా కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం

అభివాదం చేస్తున్న ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలకర రవికుమార్

రవీంద్రభారతి, అక్టోబర్ 28 : అధికారం కోసం రాజకీయ పార్టీలు ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా పాలకులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ అన్నారు. ప్రస్తుత రాజకీయాలపై ప్రజలు నమ్మకం కోల్పోయారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరుగ్యారంటీలు, యువతకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు మూసీ పక్షాళనం, హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలుస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అవతరించబోతుందని రవికుమార్ స్పష్టం చేశారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అవిర్భావం సందర్భంగా సమావేశంలో మాట్లాడారు. ఇతర పార్టీల నాయకులను ప్రలోభాలు పెట్టి అధికారంలోకి రావడం కోసం ఎంతకైనా దిగజారుతున్నారని ఆయన విమర్శించారు. నవంబర్‌లో ఎల్‌బీస్టేడియంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్‌రావు, సోమయ్య, బి. రవికుమార్, నరేందర్, రత్నరాజ్, జి. శైలేశ్, బంగారి రమేశ్, జ్ఞానేందర్ తదితరులు పాల్గొన్నారు.

పటాకులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న సరోజినీదేవి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని

మెహిదీపట్నం, అక్టోబర్ 28 : దీపావళి పండుగను ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని మెహిదీపట్నం సరోజినీదేవి కంటి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని అన్నారు. ప్రతి సంవత్సరం దీపావళి పండుగకు పటాకుల కారణంగా కండ్లకు గాయాలు అయ్యి ఆస్పత్రికి పదుల సంఖ్యలో ప్రజలు వస్తుండటం బాధాకరమని, ప్రజలలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. సోమవారం ఆస్పత్రిలో సూపరింటెండెంట్, ఆర్‌ఎంఓ నజాఫీ బేగంతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలు సూచనలను చేశారు. దీపావళి పండుగకు పటాకులు కాల్చే సమయంలో పెద్ద వారు చిన్నపిల్లలతో ఉండాలని, కండ్లకు అద్దాలు పెట్టుకుంటే ప్రమాదాలు జరుగవని చెప్పారు. పటాకులను దూరం నుంచి వెలిగించాలని, చేతితో పట్టుకోకుండా కాల్చాలని అన్నారు. ప్రజలు జాగ్రత్తలు పాటించి పండుగ జరుపుకుంటే ప్రమాదాలు నివారించవచ్చని డాక్టర్ మోదిని తెలిపారు.

ప్రభుత్వం తక్షణమే లెదర్ పరిశ్రమను పునఃప్రారంభించాలి



అభివాదం చేస్తున్న సతీశ్ మాదిగ, శ్రీనివాస్

రవీంద్రభారతి, అక్టోబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే లిడ్క్యాడ్(లెదర్) పరిశ్రమను పునఃపారంభించాలని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి దేవని సతీశ్‌మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ మాదిగ చర్మకారుల రాష్ట్ర సంఘాల జేఏసీ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సతీశ్‌మాదిగ మాట్లాడుతూ.. లిడ్‌కాప్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, రూ.2వేల కోట్ల నిధులు కేటాయించాలని, చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని కోరారు. స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీలో చర్మకారులకు సంబంధించి కోర్సు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ మాదిగ దండోర వ్యవస్థాపక అధ్యక్షుడు చింతాస్వామి, మలుపు లెదర్ పరిశ్రమల వ్యవస్థాపక రాష్ట్ర కార్యదర్శి విజయ ఆర్య, జాతీయ వేతనాల కమిటీ మాజీ చైర్మన్ జకరియ, ఆదిజాంబవ అరుంధతీయ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సంగీతపు రాజలింగం పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం

షేక్ రిజ్వాన్

కాచిగూడ,అక్టోబర్ 28: మతిస్థిమితంలేని విద్యార్థి మదర్సానుంచి అదృశ్యమైన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. ఎస్సై జి.సురేశ్‌కుమార్ వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్టకు చెందిన షేక్ రిజ్వాన్(14)హర్రాస్‌పెంటలోని టాక్కీజైల్ ఎదురుగా ఉన్న ఉర్దూ మదర్సాలో చదువుతున్నాడు. కొంతకాలంగా షేక్ రిజ్వాన్‌కు మతిస్థిమితం లేదు. ఈ నెల 26న స్కూల్లోంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో స్కూల్ మేనేజర్ సిద్ధిఖ్ సోమవారం రాత్రి కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. స్కూల్ నుంచి వెళ్లే సమయంలో తెలుపు రంగు పైజమా, టోపి ధరించి, ఎత్తు 4.0 ఉన్నట్లు తెలిపారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 28 : గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందిన ఘటన నాంపల్లి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే సీఐ బి. ప్రవీణ్‌కుమార్ తెలిపిన ప్రకారం.. బేగంపేట-హుస్సేన్‌సాగర్ రైల్వే స్టేషన్ల మధ్య సోమవారం ఉదయం 8 గంటల సమయంలో సుమారు 30 ఏండ్ల వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు. మృతదేహాన్ని ఉస్మానియా దవఖానకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 040-23202238, 9848349544నంబర్లలో సంప్రదించాలని కోరారు.

అగ్ని ప్రమాద ఘటనపై కేసు నమోదు

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 28 : బొగ్గులకుంట హనుమాన్ టేక్డీలో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై సుల్తాన్‌బజార్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి తెలిపిన ప్రకారం.. పారస్ ఫైర్ క్రాకర్స్ హోల్ సేల్ పేరిట హనుమాన్‌టేక్డీలో గుర్విందర్ సింగ్ వ్యాపారాన్ని కొనసాగించారు. కాగా ఆదివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా మంటలు వ్యా పించి షాపులో ఉన్న పటాకులు మొత్తం కాలి బూడిదయ్యాయి. దీంతో మంటలు ఏర్పడి ప్రక్కనే ఉన్న టిఫిన్ సెంటర్‌లోని ఫర్నిచర్ కాలిపోయింది. కాగా సోమవారం దుర్గా నగర్‌కు చెందిన గురుకుంట్ల విజయ్‌రెడ్డి హోటల్ యజమాని తనకు 60 లక్షల నష్టం వాటిల్లిందని సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు 274/2024 అండర్ సెక్షన్ 223, 125(ఎ)326(ఎఫ్), 288 బీఎన్‌ఎస్ చట్టం మరియు సెక్షన్ 9 బి(2)(ఎ) పేలుడు చట్టం-1884 కింద కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

యంగ్ ఇండియన్ సేవా పురస్కారాలు ప్రదానం

- హాజరైన ఆర్టీసీ ఎండీ సజ్జనార్

సేవా పురస్కారాలను ప్రదానం చేస్తున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తదితరులు

తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 28 : రక్తదాన విబిరాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యంగ్‌ఇండియన్ కృషి అభినందనీయమని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం యంగ్‌ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సేవ పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సజ్జనార్ రక్తదానం చేసిన పలువురికి పురస్కారాలను అందజేసి అభినందించారు. యంగ్‌ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక చైర్మన్ జె. బాలు చేస్తున్న కృషిని ప్రశంసించారు. నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.బీరప్ప, టీజీఓ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, క్లబ్ సలహాదారు ఎస్.వెంకట పుల్లయ్య తదితరులు పాల్గొని పురస్కార గ్రహీతలను అభినందించారు.

గ్యాడర్‌లను ఏర్పాటు చేయాలని వినతి

జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతకు వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్, అక్టోబర్ 28 : గోషామహల్ ప్రాంతంలో భారీ వాహనాల రాకపోకలతో నాలాపై కప్పు కూలి పోతోందని బీఆర్‌ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. ట్యాంక్‌బండ్‌లోని జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. గోషామహల్, చాక్నావాడి, చందన్‌వాడి ప్రాంతాల మీదుగా హెవీ వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు గ్యాడర్‌లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. చాక్నావాడి ప్రాంతంలో నాలా మూడవ సారి కుప్ప కూలిందని తెలిపారు. చాలా ప్రాంతాలలో రోడ్డు గుంతలు ఏర్పడ్డాయని, ఆయా ప్రాంతాలలో రోడ్డు మరమ్మతు పనులను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పారస్ ఫైర్ క్రాకర్స్ లైసెన్స్ రద్దు

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 28 : బహిరంగ ప్రదేశాలలో టపాసుల వ్యాపారం నిర్వహిస్తానని జనావాసాల మధ్య వ్యాపారాన్ని నిర్వహించిన పారస్ ఫైర్ క్రాకర్స్ లైసెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు తెలంగాణ అగ్ని ప్రమాదం, విపత్తు స్పందన, అత్యవసర పౌర రక్షణ శాఖ డీజీ నాగిరెడ్డి అన్నారు. హనుమాన్‌టేక్డీలోని పారస్ ఫైర్ క్రాకర్స్ షాపులో అగ్ని ప్రమాదం సంభవించిందని గౌలిగూడ అగ్ని మాపక కేంద్రానికి కాల్ రావడంతో ఘటనా స్థలానికి చేరుకోవడంతో మంటల తీవ్రతను అంజనా వేసి అదనపు బలగాలను రప్పించి మంటలను అదుపులోకి తీసుకు రావడం జరిగిందని అన్నారు. పారస్ కార్పొరేషన్ నిర్లక్ష్యం కారణంగానే అగ్ని ప్రమాదానికి దారి తీసినందున తాత్కాలిక లైసెన్స్‌ను తెలంగాణ ఫైర్ సర్వీస్ చట్టం 1999లోని సెక్షన్ 31/32 ప్రకారం రద్దు చేసినట్లు తెలిపారు.

ఏఎంఎస్ సెక్షన్ టెండర్‌ను నిలిపి వేయాలని వినతి

అబిడ్స్, అక్టోబర్ 28 : జలమండలిలో ఏఎంఎస్ సెక్షన్ టెండర్ పద్ధతిని నిలిపి వేయాలని వాటర్ వర్క్స్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధి పాల్కం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సచివాలయంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పద్ధతిని నిలిపి వేయాలని కాంట్రాక్టర్లంతా ముక్త కంఠంతో కోరుకుంటున్నారని, వెంటనే రద్దు చేయకపోతే వాటర్ వర్క్స్ ప్రధాన కార్యాలయం ముందు ఆందోళన చేపడ్తానని హెచ్చరించారు.

బేసిక్ వేతనం పెంచాలని వినతి

సూపర్ స్పెషాలిటీ దవాఖానలలో విధులు నిర్వహిస్తున్న ఓటీ టెక్నీషియన్లు, సిస్టెంట్లకు వేతన సవరణ చేసి బేసిక్ పే వేతనం రూ. 22,570 ఇవ్వాలని సోమవారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఎస్. వాణికి జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్ ఖన్నా, జేఏసీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య వినతిపత్రం సమర్పించారు.

-సుల్తాన్‌బజార్, అక్టోబర్ 28

విద్యుత్ షాక్‌తో లిఫ్ట్ మెకానిక్ మృతి

కాచిగూడ,అక్టోబర్ 28: లిఫ్ట్ రిఫేర్ చేస్తుండగా మెకానిక్ మృతి చెందిన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన ప్రకారం.. తుర్కయాంజల్‌కు చెందిన కుర్మటి సురేందర్(45) లిఫ్ట్ మెకానిక్. సోమవారం రాత్రి కుద్బిగూడలో లిఫ్ట్ రిఫేర్ చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై హెచ్.నరేశ్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడానికి అధికారులు కృషి చేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. సోమవారం నాంపల్లి నియోజకవర్గంలోని 50 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.23లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

– మెహిదీపట్నం, అక్టోబర్ 28

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

ప్రజలకు అభివృద్ధి అందించడానికి అధికారులు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. సోమవారం సాయంత్రం ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో ఎమ్మెల్యే సమావేశమై కార్వాన్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను తొందరగా పూర్తి చేయాలని అన్నారు. – మెహిదీపట్నం

రహమత్‌అలీకి సన్మానం

టీసీటీఎన్‌జీఓస్ సీఏ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా మహ్మద్ రహమత్ అలీ బాధ్యతలు స్వీకరించడంతో సంఘం నాయకులు ఆయనను సన్మానించారు. అసోసియేషన్ సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు కె. సందీప్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు ప్రభుదాస్, నిర్వహణ కార్యదర్శి ఆదిత్య రహమత్‌అలీని ఆయన కార్యాలయంలో కలిసి సత్కరించి అభినందనలు తెలిపారు. మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. ప్రదీప్‌రెడ్డి, దేవులపల్లి శ్రీనివాస్, అబిడ్స్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ బషీర్ పాల్గొన్నారు. – అబిడ్స్, అక్టోబర్ 28

విద్యుత్ లైన్‌మెన్‌పై దాడి.. వ్యక్తి అరెస్ట్

కార్వాన్, అక్టోబర్ 28 : లైన్ మెన్‌పై దాడి చేసిన ఘటన జియాగూడలో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ సునీల్‌కుమార్ కథనం ప్రకారం.. జియాగూడ ప్రాంతంలోని ఓ మొబైల్ షాప్ యజమాని రాహుల్ శర్మ ఐదు వేల కరెంట్ బిల్లు బాకీ ఉండడంతో లైన్‌మెన్ శ్రీనివాస్‌రావు కనెక్షన్ తొలగించాడు. స్పందించిన యజమాని వెంటనే బిల్లును చెల్లించగా లైన్‌మె కనెక్షన్‌ను పునరుద్ధరించాడు. ఇదిలా ఉండగా రాహుల్ శర్మ, అతని స్నేహితులు ఇద్దరితో లైన్‌మెన్ వద్దకు వెళ్లి డబ్బులు అడిగితే కట్టేవాళ్లము కదా ఎందుకు తొలగించావని కొట్టారు. దీంతో బాధితుడు కుల్సుంపురా పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని రాహుల్ శర్మను అరెస్ట్ చేశారు.